VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డ్ నెం. 203 A

'సింకియాంగ్ సరిహద్దు విషయం చైనాతో ఎన్నడూ చర్చించలేదు'
శ్రీ కృష్ణమీనన్ ప్రకటన.

న్యూఢిల్లీ, మార్చి 8

సింకియాంగ్, కాశ్మీర్‌ల మధ్య 'కారకోరం పర్వత శ్రేణి సరిహద్దు'పై తాను చైనావారితో ఎన్నడూ ఆ విషయాన్ని పార్ లిమెంట్‌లో చేసిన ప్రకటనను భారత మాజీ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నిరాకరించాడు. చైనావారితో ఎన్నడూ ఆ విషయాన్నే తాను చర్చించ లేదని శ్రీ కృష్ణమీనన్ అన్నాడు.

20136o

విశాలాంధ్ర

సంపుటి 12 | విజయవాడ • 9 మార్చి 1963 • శనివారం | సంచిక 329

రవి ఆర్టిస్టిమేటర్స్ (అంకా సినిమా నటులే) మద్రాసు వారిచే

పాపంపండింది రక్తకన్నీరు

8 3 63 టంగుటూరు
9-3-63 చిలకలూరిపేట
10-3-63 నరసరావుపేట

13-3-63 రాజమండ్రి
14, 15, 16 అనకాపల్లి
ప్రదర్శనలుకావలసినవారు, దిగువవారినిసంప్రదించండి

విపరములకు:
మేనేజరు: రవిఆర్టిస్టిమేటర్స్, 88/2, గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2

సిరియాలో సైనిక తిరుగుబాటు; దేశం సైనికాధికారుల కైవసం

ఐక్య రిపబ్లిక్ నుండి విడిపోవడంవల్ల నష్టం జరిగిందని డెమాస్కస్ రేడియో ప్రకటన

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగిందనటం బూటకం

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి విమర్శ

హైదరాబాద్, మార్చి 7

రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని, వ్యవసాయం అంతా రాష్ట్రంలో క్రమంగా ఉన్నదని ప్రభుత్వం చెప్పేదంతా బూటకం అని కాంగ్రెసుపక్ష సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వ్యవసాయమంత్రిపై జరిగిన చర్చలో పాల్గొంటూ ప్రభుత్వాన్ని విశేషంగా విమర్శించాడు.

ప్రస్తుతం, చేస్తున్న లోపాలను ప్రభుత్వం పరిష్కరించుకుంటుందన్న ఉద్దేశంతో తాను విమర్శలకు ప్రభుత్వం వత్తున్నానన్నాడు.

మొదటి పంచవర్ష ప్రణాళికలో రాష్ట్రంలో 41 లక్షల టన్నులు అధికంగా ఆహారధాన్యాల ఉత్పత్తి కాగా, రెండవ ప్రణాళికా కాలంనాటికి 29 లక్షలకు పడిపోయింది అన్నాడు.

ధాన్యంవగైరా కొన్ని పంటలఉత్పత్తి కేటు పెరిగినమాట వాస్తవమే. అయితే 1955-56, 1958-59 సంవత్సరాలలో పప్పు ధాన్యాల ఉత్పత్తి భారీగా పడిపోయిన విషయాన్ని మంత్రి ప్రస్తావించకపోవటం శోచనీయం.

వరుగుల ఉత్పత్తి ఎకరం 118 కిలో 218 కి. గ్రా., కందులు 243 నుండి 232 కు పడిపోగాకు, 144 నుండి 191 కి. గ్రా., గోధుమ 243 నుండి 191 కి.కు, పడిపోయింది. అన్నాడు.

ఆహార ధాన్యాల ఉత్పత్తికూడా పెరిగింది అనటం దగా అంటూ, 1958-59 లో 66.47 లక్షల టన్నులు కనిష్ఠిస్తున్నామని, మూడు వేల రూపాయలు జరిమానా విధించాయి ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేట్ విధించాయి.

జరిమానాను చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు కఠినశిక్ష అతడు అనుభవించవలసి వస్తుంది.

పాలలో 43 శాతం నీళ్లు కలిపాడని అతనిపై నేరం ఆరోపించబడింది.

ఈ పాలవ్యాపారికి ఇలాంటి నేరానికే 1958లోనూ, 1961 లోనూ కూడా శిక్ష విధించారు.

స్వర్ణకారులకు తలా రు. 4 లు ఇవ్వాలని బెంగాల్లో నిర్ణయం

కలకత్తా, మార్చి 7

నిరుద్యోగులయిన స్వర్ణకారులకు సహాయపడే నిమిత్తం స్వర్ణకారుల కుటుంబాలకు వారి వయస్సులతో నిమిత్తంలేకుండా, తలఒకటికి రూ. 4 లు చొప్పున డబ్బు ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించిందని తెలుస్తున్నది.

బంగారు కంట్రోలు నిబంధనలవలన దెబ్బతిన్న స్వర్ణకారుల కష్టాలను తగ్గించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోబడింది.

నీళ్లు కలిపి పాలు అమ్మినందుకు రెండేండ్లకఠినశిక్ష

వెల్లూరు, మార్చి 7

పాలల్లో నీళ్లుకలిపి అమ్మిన నేరానికి గాను బలరామపిళ్లై అనే పాల వ్యాపారి (ఆర్కాట్) రెండు సంవత్సరాల కఠినశిక్షను, రూ. 500 వేల రూపాయలు జరిమానాను వెల్లూరు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ విధించాయి

పాక్ - చైనా ఒప్పందం దేశసార్వభౌమత్వానికి సవాలు

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ హెచ్చరిక

జమ్మూ, మార్చి 7

పాకిస్తాన్-చైనాదేశాల మధ్య జరిగిన ఒప్పందం మనదేశ సమైక్యత, సార్వభౌమత్వాలకు గొప్ప సవాలుగా కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేడు కాశ్మీర్ శాసనసభలో చెప్పాడు.

అది మనకు ప్రాథమిక సమస్యయని, ఆ సమస్యను మనం నిర్లక్ష్యంచేయడానికి వీలులేదని ఆయన అన్నాడు.

భారత దేశంపట్ల చైనా మైత్రి రిగాగల పాకిస్తాన్, త్వరలో కలత్తాలో పుట్ట ప్రారంభం కానున్న కాశ్మీర్, తిదితర అనుబంధ సమస్యలపై ఫలప్రదమైన అంగీకారానికి రావాలనే ఆపక్షి కలిగిపున్నట్లు గోచరించటంలేదని ఆయన పేర్కొన్నాడు.

ఈ ఒప్పందంకల్ల వీర్యవద్ధ సూచన పరిస్థితిని, పాకిస్తాన్ దుశ్చింతనలను పాకిస్తాన్‌కు వెలువిల్చి మనకు విచ్చే విధించారు.

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 7

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గం గత ఆదివారం నుండి మూడు రోజులుగా యిక్కడ సమావేశమైంది.

కేంద్ర, రాష్ట్ర లబ్ధప్రతిష్ఠులను గురించి, త్వరలో జరిగే పార్లమెంటుకు, వివిధ రాష్ట్ర శాసన సభలకు జరుగనున్న ఉపఎన్నికలను గురించీ ఈ సమావేశంలో చర్చించి కొన్ని నిర్ణయాలను తీసుకొన్నారు.

పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశాన్ని ఏప్రిల్ 11 నుండి 14 వ తేదీ వరకూ ఢిల్లీలో జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

పాక్ - చైనా ఒప్పందం దేశసార్వభౌమత్వానికి సవాలు

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ హెచ్చరిక

జమ్మూ, మార్చి 7

పాకిస్తాన్-చైనాదేశాల మధ్య జరిగిన ఒప్పందం మనదేశ సమైక్యత, సార్వభౌమత్వాలకు గొప్ప సవాలుగా కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ నేడు కాశ్మీర్ శాసనసభలో చెప్పాడు.

అది మనకు ప్రాథమిక సమస్యయని, ఆ సమస్యను మనం నిర్లక్ష్యంచేయడానికి వీలులేదని ఆయన అన్నాడు.

భారత దేశంపట్ల చైనా మైత్రి రిగాగల పాకిస్తాన్, త్వరలో కలత్తాలో పుట్ట ప్రారంభం కానున్న కాశ్మీర్, తిదితర అనుబంధ సమస్యలపై ఫలప్రదమైన అంగీకారానికి రావాలనే ఆపక్షి కలిగిపున్నట్లు గోచరించటంలేదని ఆయన పేర్కొన్నాడు.

ఈ ఒప్పందంకల్ల వీర్యవద్ధ సూచన పరిస్థితిని, పాకిస్తాన్ దుశ్చింతనలను పాకిస్తాన్‌కు వెలువిల్చి మనకు విచ్చే విధించారు.

తిరుగుబాటుదారుల సహాయానికై ఇరాక్ సేనల మోహరింపు

బీరట్, మార్చి 8

సిరియాలో నేడు ఉదయం సైనిక తిరుగుబాటు జరిగిందని, సిరియా సైన్యాలు యావత్తుదేశాన్ని తమ స్వాధీనం చేసుకొని, సరిహద్దులన్నింటిని విమానాశ్రయాలను, రేపులను బంద్‌చేశాయని డమాస్కస్ రేడియో నేడు ప్రకటించింది.

సరిహద్దులోగల భూమార్గాలను, రేవులను, విమానాశ్రయాలను బంద్ చేయించటంలోను, దేశంలో కమ్యూనిస్టు అనుకూల ఆరపటంలోను, ప్రాంతీయ సైనికాధికారులు నిమగ్నులై ఉన్నారని తెలుస్తున్నది.

ఉభయదేశాల మధ్య అవరోధమయిన పంభావణలు లేకపోవడానికి వీలుగా డమాస్కస్, బాగ్దాద్ నగరాల మధ్య వార్తాసంబంధాలను పునరుద్ధరించవలసిందిగా ఇరాక్ ప్రభుత్వం కోరినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

సిరియా విప్లవ సైన్యాలకు ఆవశ్యకమయిన సహాయాన్ని ఆందజేయడానికి వీలుగా ఇరాక్ సైన్యాలన్నీ సర్వసన్నద్ధంగా ఉన్నవనికూడ బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

1961 సెప్టెంబరులో సిరియా ఐక్య ఆరబ్ రిపబ్లిక్‌నుండి బలవంతపడిపోవటంవల్ల ప్రజలు చాలాబాధలకు గురికావలసి వచ్చిందని తిరుగుబాటుదార్లు "విప్లవ సమితి" ప్రకటించినట్లు డమాస్కస్ రేడియో వ్యాఖ్యానం చెసింది. సోవలిజం వైపు ఐక్యతి వైపు సైన్యం పుకోగ మిస్తుందని కూడా విప్లవ సమితి ప్రకటించింది.

ఎమెర్జెన్సీ విప్లవాలకు కాలం బలపరుస్తున్నామని, ఆరబ్ ఐక్యతని తాయోగుతున్నామని విప్లవ సమితి ప్రకటించింది.

సిరియా, తజిప్పుడు కలిసి 1958 సంవత్సరములో ఐక్య ఆరబ్ రిపబ్లిక్‌గా రూపొందాయి. 1961 సెప్టెంబరులో సిరియాలో తిరుగుబాటు రేగి ఐక్య ఆరబ్ రిపబ్లిక్ నుండి సిరియావిడిపోయింది. ప్రసిడెంటు నాజర్ నిరంకుశాధికారానికి అసినీతికి వ్యతిరేకంగా తామా తిరుగుబాటు ఆరిపిల్లు తిరుగుబాటు వాయకులు ప్రకటించారు.

మార్చి 28 వ తేదీన సిరియా సైన్యం జేకాధికారాన్ని చేజిక్కించుకొని, డాక్టర్ బషీర్ ఆజీమ్‌ను ప్రధాన మంత్రిగా నియమించింది. గత సంవత్సరం ఆయన తన పదవికి రాజీనామా ఇచ్చినందున కాబోలే ఆల్ అజీమ్ తిరిగి ప్రధాన మంత్రిగాని యమించబడ్డాడు.

మూడు ఒక వారం రోజుల క్రితం సిరియా సైనికాధికారి ఒకరు మొట్టమొదటగా దక్షిణ ప్రాంతంలో వున్న సిరియా సైన్యంలో తిరుగుబాటు వచ్చిందనే వార్తను కల్పితాంశాలని చేశారన్నాడు.

భారత - పాకిస్తాన్ కలకత్తాసంప్రతింపులు

తప్పక సఫలంకావాలని కొందరు ప్రముఖుల ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 8

భారత - పాకిస్తాన్ దేశాల్లో వున్న కోటానుకోట్ల ప్రజల సర్వతోముఖాభివృద్ధిదృష్ట్యా ఉభయదేశాల ప్రతినిధుల మధ్య కలకత్తాలో జరుగబోతున్న సంప్రతింపులు సఫలం కావాలని కోరుతూ దేశంలోని పదిహేనుమంది ప్రముఖులు శుక్రవారం ప్రకటన చేశారు.

పాకిస్తాన్ తో మాత్రం పరిష్కారం ఒకంబడిక ఈ సమయంలో చేసుకోవడం దురదృష్టకరమే అయినప్పటికీ భారత - పాకిస్తాన్‌లమధ్య స్నేహ సంబంధాలు అన్ని పరిష్కరిస్తుంటాయనీ కాంక్షిస్తున్నామనీ, ముఖ్యంగా భారతదేశంపై ప్రతిదూషణ దుష్ప్రచార పాక్ - భారత్‌ల సత్సంబంధాలు మరింత అవసరమని కూడా పేర్కొన్నారు.

ఈ ప్రకటన చేసినవారిలో జయప్రకాశ్ నారాయణ, డాక్టర్ పి. డి. దేశ్‌ముఖ్, రాజకుమారి అమృతకౌర్, ఫ్రాంక్ ఆంథోని, పి. పి. దేశాయి, ఎ. కిరణాపు మొగులాగారవాయన్నారు.

రాజ్యాలు గుర్తించాలని శ్రీ బక్షీ హెచ్చరించాడు

రాష్ట్రప్రభుత్వ ఇష్టానికివ్యతిరేకంగా నదీజలాలబోర్డులునిర్మించేయత్నం

గుల్జారీప్రకటనపై ఆందోళనవెలిబుచ్చుతూ ప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్షసభ్యుల ప్రశ్నలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 8

రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా నదీ బోర్డులను ఏర్పరచాలని గుల్జారీలాల్ నందా చెప్పినట్లు వేటి ఉదయం పత్రికలలో వార్తలు వెలువడ్డాయని, ఇట్టి నదీ బోర్డుల నిర్మాణాన్ని తాము వ్యతిరేకిస్తామని విన్న రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన దానికిది పూర్తిగా విరుద్ధంగా ఉందని పత్రికా ఉపసంపాదకుడు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుగారు శాసనసభలో అడిగారు.

రాష్ట్ర ప్రభుత్వం గుల్జారీ చేసిన ఈ ప్రకటనను గమనించిందా? రాష్ట్ర ప్రభుత్వం దీన్ని గురించి ఏమి అభిప్రాయపడుకుంది? అని శ్రీ విశ్వేశ్వరరావుగారు ప్రశ్నించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు ముగిసిన వెంటనే శ్రీ విశ్వేశ్వరరావు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తూ మాట్లాడారు.

ఆ తరువాత మేనల్ డెమోక్రాట్ పార్టీనాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకొనివస్తూ ముఖ్యమంత్రి ప్రభుత్వం దానిపట్ల బాధ్యతారహితంగా వ్యవహరించరాదని అన్నారు.

ఆటు పిమ్మట ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడుతూ మార్చి 1 వ తేదీన గుల్జారీలాల్ నందా లోక్‌సభకు సమర్పించిన తాము కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి చేసిన ప్రకటనను ప్రస్తావించి, రాష్ట్ర శాసనసభకు కూడా అంతకు ముందు కాకపోయినా, ఆ తేదీ నాటికైనా ఆనివేదిక అందేటట్లు చేయవలసిందని కోరాడు.

స్పీకరు దీనికి సమాధానం చెబుతూ నదీజలాల వివాదం గురించి రోజా ఏదో వార్త పత్రికలలో వస్తూ వే ఉన్నదని, అందువేత ప్రతిరోజూ ఈ విషయం గురించి చర్చిస్తూ కూర్చోలేమని అన్నాడు. ముఖ్యమంత్రి ఈ విషయమై ఇదివరకే పున్నంచేశారని, అందువేత ఏమైనా చెప్పవలసిందుంటే ఇరిగేషన్ పద్దుపై చర్చ సందర్భంగా చెప్పవచ్చు అన్నాడు.

ప్రణాళికా పథకాలకు సోవియట్ సహకారం

న్యూఢిల్లీ, మార్చి 7

కొన్ని ప్రణాళికా పథకాలవిషయంలో భారత ప్రభుత్వంతో సహకరించే సమస్యపై చర్చించడానికి సోవియట్ రష్యా తన అంగీకారం తెలియజేసిందని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి లోక్‌సభలో శేడ్డోక ప్రశ్నకు లభిత పూర్వకంగా జవాబిచ్చాడు.

స్త్రీలకు సమాన హక్కులిస్తే 'జనానిస్తాన్' ఏర్పడుతుందట!

బీహారు కాంగ్రెస్‌సభ్యుని భయసందేహాలు

పాట్నా, మార్చి 7

అన్నిరంగాల్లోనూ తమకు సమానస్థానం కావాలన్న స్త్రీ డిమాండ్‌ను అంగీకరించే పక్షంలో అది "జనానిస్తాన్" (రుహిహొస్తాన్) ఏర్పాటుకు దారితీయవచ్చునే భీతి పండితోనీ బీహార్ శాసనమండలిలో ఒక కాంగ్రెసు సభ్యుడు వేసు వెలిబుచ్చాడు.

అన్ని రంగాల్లో పురుషులతో స్త్రీలకు సమానత్వం వుండాలనడం వాంఛనీయం వుండాలనడం హింసా, యుద్ధం పరిస్థితి వ్యతిరేక మేగాక, భారతీయ సంస్కృతికి స్త్రీ పవిత్రతకు విరుద్ధమని ఆ కాంగ్రెసు సభ్యుడు, శ్రీ శ్యామ్‌నందన్ ఝా అన్నాడు.

శ్రీలపట్ల పురుషుల గౌరవభావానికి "పూజా" చిహ్నమని ఆయనన్నాడు. విలువైన అన్ని వస్తువులవలెనే స్త్రీలను కూడా కుచించిపోతగలవారినుండి కాపాడవలసి వుందన్నాడు.

"స్త్రీలు ఇంట్లలో కే వుండాలి" అనేది స్త్రీ పట్ల ఎంతమంచినాదమో "గ్రామాలకు తరలండి" అనేవాదం పురుషులపట్ల అంతే మంచిదన్నాడు.

ఈ కాంగ్రెస్ సభ్యునికూపవలయుతరువాత వెంటనే మాట్లాడిన యిద్దరు స్త్రీ సభ్యురాండ్రు- శ్రీమతి కమలాదేవి, శ్రీమతి పార్వతీ దేవిగార్లు ఖండించారు. ఆయన మాట్లాడినదంతా పాతచింతకాయ పద్ధతికనీ, ఆలాంటి అభిప్రాయాలకు ఎక్కాలకోసం పట్టేందన్నారు.

తొలగింపు ఉత్తర్వు రద్దు

ఆర్థికమంత్రి ప్రకటన

ఉపాధ్యాయ ప్రతినిధుల హర్షం

హైదరాబాద్, మార్చి 8

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకంకింద పనిచేస్తున్న ఉపాధ్యాయులపై లోగడ జారీచేసిన తొలగింపు ఉత్తర్వులను ప్రభుత్వం రద్దుచేసిందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసన మండలిలో ప్రకటించారు. ఈ ప్రకటనకు, ఉపాధ్యాయ ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు.

సాంఘిక సంస్కరణకు ప్రభుత్వ ప్రోత్సాహం పూజ్యం:

హైదరాబాద్, మార్చి 8

1960-61 సంవత్సరంలో ఆంధ్రలో 25 వర్ణాంతర వివాహాలు రిజిస్టరు కాబడినవనీ, వారికి ప్రభుత్వం ఎట్టి సహాయం ఇవ్వలేదనీ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసన సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మండే పిచ్చయ్య ప్రశ్నకు సమాధానం యిచ్చారు. ఇటువంటి వివాహాలు చేసుకున్న వారికి సహాయంచేయడంగానీ, వారి సంతతికి విద్యాసహాయం చేయడంగానీ ప్రభుత్వానికి సాధ్యపడదని ముఖ్యమంత్రి అన్నారు. (పి.వి.)

అడిగినంత రక్షణనిధిని ఇవ్వలేదని దర్శితాసిల్దార్ చే వర్తకులపై సమన్లు జారీ

అంతమొత్తమూ యిచ్చిన తరువాత ఉపసంహరణ

దర్శి, మార్చి 7

తాను కోరినంత మొత్తం రక్షణనిధికి ఇవ్వలేదని, నెల్లూరుజిల్లా దర్శి తహశీల్దార్ విచారణకు దర్శిశిరస్మను వర్తకులపై సమన్లు జారీ చేశారు. వ్యాపార సంబంధమైన దస్తావేజులు హాజరు పర్చాలని, రెవిన్యూ విచారణలున్నాయని ఆయన అందులో పేర్కొన్నారు.

శ్రీ మూలగుండ తమకు పాంత మురుపు గూర్చి ఆసనంగా అందజేయాలనికోరదు గ్రామాధికార్లు కొందరు వర్తకులను డిమాండు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆస్తి, ఆదాయాలకు పరిగా లేక్కలోకి తీసుకోకుండా ఎవరో చెప్పిన మాటలువిని, లేక తమ చిత్తం వచ్చినట్లు గానో వసూలు చేస్తున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

శాస్త్రీయ విజ్ఞాన గ్రంథాల అనువాదం

ఆంధ్ర ప్రభుత్వం ఏమిచేస్తూందని విద్యా మంత్రిపై శాసనసభలో ప్రశ్నలపర్వం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, మార్చి 8

విశాల సాంస్కృతికాభ్యుదయ కారంతో దక్షిణ భాషా పుస్తక ప్రచురణ సంస్థవారు తెలుగు భాషలో శాస్త్రీయ విజ్ఞాన గ్రంథాల ప్రచురణకు పూనుకున్నారని వేడు శాసన సభలో విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు యిచ్చిన సమాధానంపై పత్యేలు ప్రశ్నలవర్షం కురిపించాయి.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏమిచేస్తూందిరా? అని పలువురు పత్యేలు అడిగారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: విశాల సాంస్కృతికాభ్యుదాయ కారంతో ఈ తెలుగు ప్రభుత్వానికి ఎందుకు శేవా?

శ్రీ పి. వి. జి. రాజు: శ్రద్ధ శేవా పోవడం ఏమిటి? చెయ్యవలసినదంతా చేస్తూ శే ఉంది.

ప్రశ్న: శాస్త్రీయ గ్రంథాల తెలుగు అనువాదానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖచ్చితంగా జేస్తున్న పని ఏమిటి?

మంత్రి: ఎవరైనా మంచి అనువాదకులు శాస్త్రీయ విజ్ఞానాన్ని అనువదిస్తే పాండేశ విద్యాశాఖ కమిటీ పరిశీలిస్తుంది. ఉపయోగకరమైనదని అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం యిస్తుంది.

మంత్రి సమాధానంతో పంతృప్తి పడకపోవడం వలన పత్యేలు మరికొన్ని పశ్నలు వేశారు. కాని మంత్రి అన్నిటికి ఒక్కటే సమాధానం "శాస్త్రీయ గ్రంథాల తెలుగు అనువాదాన్ని ప్రభుత్వం ప్రోత్సహించుతుంది" అని మాత్రమే చెప్పాడు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ అడిగిన పశ్నకు మంత్రి సమాధానం యిస్తూ, రాష్ట్రంలోని ఏ పరిశోధన సంస్థ అయినా శాస్త్రీయ విజ్ఞాన గ్రంథాల పరిశోధనకు పూనుకొనే పత్యేక సాహాయాన్ని ఆ సంస్థే నుండి శాస్త్రీయ గ్రంథాలయాలకు ఆ పుస్తకాలను ప్రభుత్వం తప్పక తెప్పిస్తుందని అన్నాడు.

బ్రౌన్ జీవితచరిత్ర

తెలుగుభాషకు ఎనలేని సేవచేసి, మొట్ట తెలుగు - ఇంగ్లీషు నిఘంటువును తయారుచేసి బ్రిటిష్ జాతీయుడు సి. పి. బ్రౌనుదొర జీవితాన్ని ఆంధ్రప్రదేశ్ ఎకాడమీ ప్రచురించ దలచిందని మరో పశ్నకు విద్యామంత్రి సమాధానం యిచ్చారు. ఈ పనిని, ఢిల్లీ యూనివర్సిటీ ఆధునిక భాషాశాఖ రీడరుగా ఉన్న డాక్టర్ కె. విరభద్రరావు గారికి అప్పగించడం జరిగిందని మంత్రి తెలిపాడు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రు 1000, గ్రాంటు యిచ్చిందనీ, సాహిత్య ఎకాడమీవారు మరో రు. 1500 మంజూరు చేసినారనీ తెలియజేశారు.

విశాలాంధ్ర

ఉగాది ప్రత్యేక సంచిక

★

ఆంధ్రులు అతి వేడుకగా జరుపుకునే తెలుగుసంవత్సరాది ఈనెల 26 వ తేదీ

ఆసందర్భంగా తెలుగు జీవితం ఉట్టిపడే సాంస్కృతిక, చారిత్రకాత్మకమైన అనేకవ్యాసాలు, కథలు, గేయాలతో విశాలాంధ్ర ప్రత్యేక సంచికగా ఆకర్షణీయంగా మీ ముందుకు వస్తుంది.

వ్యాపారప్రకటనలకు ఈసంచిక ఎంతో ఉపయోగపడుతుంది. వ్యాపారస్థులు, తమ ప్రకటనలు పంపి ప్రోత్సహించ ప్రార్థన.

పాఠకులు, ఏజెంటులు
వారి కావలసిన వెంటనే రిజర్వు చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాం.

మేనేజరు,
విశాలాంధ్ర.

ప్రాథమికోపాధ్యాయుల తొలగింపు ఉత్తర్వు రద్దు

ఆర్థికమంత్రి ప్రకటన

ఉపాధ్యాయ ప్రతినిధుల హర్షం

హైదరాబాద్, మార్చి 8

నిర్బంధ ప్రాథమిక విద్యా పథకంకింద పనిచేస్తున్న ఉపాధ్యాయులపై లోగడ జారీచేసిన తొలగింపు ఉత్తర్వులను ప్రభుత్వం రద్దుచేసిందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసన మండలిలో ప్రకటించారు. ఈ ప్రకటనకు, ఉపాధ్యాయ ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు.

విశాలాంధ్ర

ఉత్సాహపరచే మార్గంకాదు

అత్యవసర పరిస్థితి ఏర్పడ్డది కనుక ప్రజలు ఇతోధిక త్యాగాలు చేయాలని ఉద్బోధలు చేయటమే గాని, ప్రజా సమస్యలను పాలనా యంత్రాంగంతో పరిశీలించడంలోగాని, అబ్బురులను పరిష్కరించుటలోగాని తమవంతు బాధ్యతలను ప్రభుత్వ వర్గాలు ఏమాత్రమూ నెరవేర్చటంలేదు. రైతాంగాన్ని బాధిస్తున్న అధిక శిస్తులు బంజర్ల పంపకం సమస్యలపై ఆంధ్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ఇందుకొక తార్కాణం

గత సంవత్సరమే ఆంధ్ర ప్రభుత్వం భూమిశిస్తును దాదాపు రెట్టింపు చేస్తూ శాసనం చేసింది అందుకు వ్యతిరేకంగా వత్యాగ్రహ పోరాటానికి రాష్ట్ర వ్యాపిత సన్నాహాలు జరిగి కూడా, అత్యవసర పరిస్థితి ఏర్పడినందున ఆ సన్నాహాలు విరమించబడినాయి.

ప్రతిపక్షాల వారు ప్రదర్శించిన ఈ సమరస ధోరణిని ప్రభుత్వం ఏ మాత్రం గుర్తించలేదు.

ఇతర రాష్ట్రాలన్నిటికంటె ఆంధ్రలో భూమిశిస్తు అధికంగా ఉంది. 1962-63 సం॥లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 10 కోట్ల 10లక్షల ఆదాయాన్ని భూమిశిస్తుద్వారా సంపాదించింది రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ఆదాయంలో ఇది 27 3 శాతం.

అతిభారమైన ఈ భూమిశిస్తు అదనపు భూమిశిస్తు చట్టం ఫలితంగా 10 కోట్లనుండి 17 కోట్లకు పైగా పెరుగుతున్నది

పంటలుపోయి, ధరలు పెరిగి రైతాంగం బాధలకు గురిఅవుతున్న ప్రస్తుత స్థితిలో ఈ శిస్తు వసూలు వాయిదా వేయాలని శాసనసభలో ప్రతిపక్షాలకు చెందిన వారే కాక, కాంగ్రెసు శాసన పక్షంలు కూడా పెక్కు మంది కోరారు. ఐనా ప్రభుత్వం వినిపించుకోలేదు ఈ శిస్తును వాయిదావేసే ప్రస్తావనే లేదని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిగారు ప్రకటించారు.

ఈ వైఖరి విచారకరం.

బంజరు భూముల పంపకంలోనూ ఇదే విధమైన వైఖరి వ్యక్తమౌతున్నది.

1958 నాటికి మన రాష్ట్రంలో మొత్తం 39 లక్షల ఎకరాల బంజరున్నదని వాటి రెవిన్యూ మంత్రి కీ. శే॥ వెంకట్రావుగారు ప్రకటించారు ఈ లోగా బంజర్లను కొంత పంపకం చేసినట్లు ప్రభుత్వం కొన్ని లెక్కలను ప్రకటించింది కాగా ఈనాటికి 7 లక్షలు మాత్రమే ఇక మిగిలింది ప్రభుత్వం అంటున్నది.

ఈ భూములనుకూడా అత్యవసర పరిస్థితి అంతమయ్యేవరకు పంచేదిలేదని ప్రభుత్వం తెలియజేస్తున్నది.

సైనికులకు బంజరుభూములను ప్రభుత్వం కేటాయించటంలో ఎవరికీ అభ్యంతరంలేదు దేశరక్షణకై అగ్రశ్రేణిలో నిలబడుతున్న సైనికులకు బంజర్ల పంపకంలో ప్రథమ స్థానం ఇవ్వటం సరైనదే.

కాగా మిగతా బంజరుభూముల పంపకాన్ని విలివి వేయవలసిన అవసరం మాత్రం లేదు ఇందువలన పేద ప్రజానికంలోతీవ్రమైన అసంతృప్తి ఏర్పడుతున్నది

బంజర్లను ఎంతో కాలంగా సాగుచేసుకుంటున్న వారిని తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్న ఉదాహరణలు కూడా వెల్లడౌతున్నాయి

కృష్ణా బ్యారేజి బంజరు భూముల విషయమై పరస్పర విరుద్ధమైన ఉత్తర్వులను లోగడ ప్రభుత్వం అనేకం జారీచేసింది అప్పుడు మొత్తం పంపకాన్ని విలిపు చేసింది.

అధికోత్పత్తి అవసరం ఎంతో ఉన్న ఈ నాడు బంజర్ల పంపకాన్ని త్వరితం చేయవలసింది పోయి, మొత్తం పంపకాన్నే విలివివేయటం విచిత్రంగా ఉంది.

ఒకవైపున ఇలాంటి విధానాలు అవలంబిస్తూ, మరొక వైపున రాష్ట్రంలో ఆహార పరిస్థితి తృప్తికరంగా ఉన్నట్లు ప్రభుత్వం ఆత్మ సమర్థన చేసుకుంటున్నది.

కావిపరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నవి.

1958-59లో ఆంధ్రలో మొత్తం 66 47 లక్షల పంటవండగా 1961-62 లో ఇది 62 63 లక్షలకు పడిపోయింది ఇదే విధంగా ఇతర ధాన్యాల ఉత్పత్తి కూడా పడిపోయిందేగాని పెరగలేదు

మొదటి ప్రణాళికా కాలంలో 4 లక్షల టన్నుల అధికోత్పత్తి మాత్రమే జరిగింది రెండో ప్రణాళికా కాలంలో 2 లక్షల 38 వేల టన్నుల అధికోత్పత్తి సాధించవలసిందిపోయి ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నది.

భవిష్యత్తును గురించి లక్ష్యాలు ప్రకటించేటప్పుడు, గతానికిపంబంధించిన ఫలితాలను గమనించటం ఏ ప్రభుత్వమైనా చేయవలసిన పని అలాకాక, లక్ష్యాలను మాత్రం పెద్దగా ప్రకటించటం, తీరా పాధించే ఫలితాలు అతిస్వల్పంగా ఉండటం ప్రభుత్వ విధానాలలో మూల సూత్రంగా ఉంది.

ఇలాంటి వైఖరివలననే ప్రభుత్వ ప్రకటనలో విశ్వాసం ప్రజలకు నశించిపోతున్నది.

ఆహారోత్పత్తి మన ప్రణాళికా విజయానికి మూలం నేటి అత్యవసర పరిస్థితిలో ఈ ఉత్పత్తి విలైనంత పెంచవలసిన అవసరం ఉంది. కాగా, రైతాంగంపై శిస్తు భారంపెంచి, బంజర్ల పంపకం విలుపుచేసి, ప్రభుత్వం ఉల్లాన్ని ఎలా పాధించదలచుకున్నదో అనూహ్యం.

విధానాలను రూపొందించటంలో కావి, అమలు జరపటంలోగాని, అత్యవసర పరిస్థితి గుర్తింపు ఏమాత్రమూ ప్రభుత్వ వర్గాలలో కనపడటంలేదు

ఆహారోత్పత్తికి కీలకమైన పైన పమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి ప్రజల నేమాత్రం ఉత్సాహ పరచజాలదు పై పెచ్చు విరుత్సాహాన్ని, ఆసంతృప్తిని మాత్రం పెంచుతుంది.

విశాఖలో దుక్కా ఐనుము ఫ్యాక్టరీ?

ప్రభుత్వ పరిశీలనలో వున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 7

కోస్తా ప్రాంతంలో గోవా గానీ, విశాఖపట్టణంలోగానీ ఒక దుక్కా ఇనుము ఫ్యాక్టరీని నెలకొల్పడానికిగల అవకాశాలను గురించి భారత ప్రభుత్వం పరిశీలించుతున్నదని వేడు రాజ్యసభలో ఉక్కు, భారీ పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో దుక్కా ఇనుమును ఉత్పత్తి చేయాలనే ఆలోచనే యిందుకు కారణమని ఆయన అన్నారు.

శ్రీ యస్. పటేల్, సీతారాం కైలూయాల ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గోవాను గురించి వచ్చిన ప్రాథమిక నివేదిక యిప్పటికే తయారు పరిశీలనలో గలదనీ, అయితే ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎంత ఖర్చు అవుతుందో, ఎక్కడనిర్మించబడుతుందో ఇప్పుడప్పుడే చెప్పేందుకు వీలుపడదన్నారు.

గురజాల పాఠ్యపుస్తకాల పంపిణీ

పాఠశాల వార్షికోత్సవం మార్చి 2 వ తేదీన జరిగింది ఉపకుయం పతాకవిసనం, పాయంకాలం బహిరంగసభ జరిగినవి.

చైనాపాకిస్తాన్ సరిహద్దు ఒప్పందంపైపాకిస్తాన్‌కు భారత నిరసనపత్రం

న్యూఢిల్లీ, మార్చి 7

చైనా-పాకిస్తాన్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం జరిగినందుకు భారత ప్రభుత్వం తన నిరసనను పాకిస్తాన్ ప్రభుత్వానికి అందచేసిందని వేడుక్కడ తెలుస్తున్నది.

నిరసన పత్రాన్ని నిన్న పంపించారు. అందులోని వివరాలు తెలియడంలేదు.

ఆటువంటి ఒప్పందం అక్రమమని, భారతదేశానికి చెందిన ఏ భూభాగాన్ని పాకిస్తాన్ చైనాకు బప్పచెప్పడం అక్రమమని ఆపత్రంలో అన్నట్లు తెలుస్తున్నది.

భారత దేశం లో దూపబడుతున్న అంతర్జాతీయ సరిహద్దులను బట్టి చూస్తే పాకిస్తాన్ కనీసం 2,500 చదరపు మైళ్ళు కాశ్మీర్ ప్రాంతాన్ని చైనాకు యిచ్చివేశారని అన్నారు.

విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి ఒకరు వేడుక్కడ మాట్లాడుతూ, లడక్‌లో 12 వేల చ. మైళ్ళ విస్తీర్ణం మాత్రమే వుండగా, 18 వేల చ. మైళ్ళ ప్రాంతం చైనాకు బప్పచెప్పిందని భారతదేశం ఆపడంలో అర్థం లేదనీ, ఇది వాస్తవానికి ఒక వివాదం తెలుసుకోవాలి. ప్రజలిచ్చే సంపూర్ణమైన తోడ్పాటే కమ్యూనిస్టు పార్టీకి శ్రీరామరక్ష. కమ్యూనిస్టులకు పరిస్థితి ఎంత అనుకూలంగా ఉన్నపటికీ వారిని అణచేందుకు రిక్తే ప్రయత్నాలు పూర్తిగా నిష్ప్రయోజనమైనవే" అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

కమ్యూనిస్టుపార్టీ బొంబాయి కమిటీ ఆధ్వర్యాన ఈ బహిరంగసభ జరిగింది. బొంబాయి నగరపార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. వైద్య అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి తీసుకొన్న నిర్ణయాలను బొంబాయి కార్యకర్తలకు వివరించేందుకు ప్రత్యేకంగా ఈ సభజరిగింది.

"సోషలిజం లక్ష్యాలకు అనుకూలమైన పద్ధతిలో పనిచేయటంవల్ల కమ్యూనిస్టు పార్టీ ప్రజల అభిమానాన్ని చూరగొంది. కాలగమనంలో మరింత బలాన్ని కమ్యూనిస్టుపార్టీ పుంజుకొని తీరుతుంది" అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

"40 సంవత్సరాలక్రితం ఒకే ఒక్క దేశంలో కమ్యూనిస్టుపార్టీ అధికారానికి వచ్చింది. అదే సోవియట్ యూనియన్. వేడు పంచ్రెండు దేశాలలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోవుంది. ప్రపంచ ప్రజలలో మూడవవంతు, అరణుపశాతంకంటె నిరంతం అభివృద్ధిపథంలో ముందుపదంగా పురోగమిస్తున్నారు. నూతనంగా విముక్తిపొందిన దేశాలు, తటస్థ దేశాలుకూడ సోషలిజంవైపు కమంగా మారుతున్నవి. సోషలిజం, కమ్యూనిజాల వైపు సాగే ఈ ప్రజా ఉద్యమం వెల్లువను ఏశక్తిద్ది ముందో అభివృద్ధి నిరోధక శక్తుల పన్నాగాలు నిరోధించలేవు." అని శ్రీ డాంగే వక్కాణించారు.

నైజాదూర్ ఋణ సమస్యను ప్రసావిస్తూ మనదేశంమీద దాడిచేసేటందుకు ద్వారా చైనా ఘోరమైన తప్పుచేసిందని శ్రీ డాంగే, కమ్యూనిస్టుపార్టీ చేసిన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

"మనదేశంమీద దాడి జరిగినపుడు, దురాక్రమణదారుడు ఎవరైనా కావచ్చు మనం మన దేశాన్ని రక్షించుకు తీరాలి" అని శ్రీ డాంగే హెచ్చరించారు.

ధర్మసాగరం నీటి తగాదా

ముఖ్యమంత్రివద్దకు ఆయకట్టుదారుల రాయబారం

హైదరాబాద్, మార్చి 7

ధర్మసాగరం చెరువుకింది ఆయకట్టుదారు అయిన శ్రీ టి. రాజారెడ్డి, హరికొండరావు శాసన సభ్యుడు శ్రీ ఎన్. నరసింహారావు నాయకత్వాన శేషు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకొన్నారు. అయిదవ తేదీన ఆయకట్టుదారులమీద తుపాకులు కాల్పడం అన్యాయమనీ, రద్దుచేయాలనీ వారు ముఖ్యమంత్రికి తెలిపారు.

వరంగల్‌కు ముంచిరోటి సరఫరా ఈ ధర్మసాగరంనుంచే జరుగుతుంది దాని క్రింద సాగవుతున్న భూములకు నీరు పదిలితే వరంగల్‌కు ముంచినీరుండదన్న వదలకపోతే చేలకు నీరులేదు ఇదొక తగాదావుంది. రెండు తేదీన ఆయకట్టు రైతులు చేలకు కాలవలు తెంపివేయడానికై చెరువువద్దకు వెళ్ళగా పోలీసులు తుపాకులు కాల్చిన ఒకరికి గాయాలు తగిలాయి.

చెరువుకింది భూములకు నీరు ఇవ్వాలనే తమకు కోరడానికి హక్కువున్నదని, శ్రీ రాజారెడ్డి 1958 నాటి కోర్టు తీర్పును చూపించారు.

ధర్మసాగరం చెరువులో నీరు తగ్గకుండా మాడడానికి ఆకు మార్గాలు లున్నాయి. చెరువు విశాలత్వం పెంచడం ఒక పద్ధతిఅనీవారు ముఖ్యమంత్రి తెలిపారు. తుల్కాపూర్ చెరువుంచి ధర్మసాగరం చెరువుకు కాలవవున్నదనీ, దానిద్వారా నీరు బాగా సరఫరా కాగలదనీ ఆయన తనమెమొరాండంలో తెలిపారు. అయితే, ఈ కాలవను రీమోడల్ చేయవలసి వుంటుందన్నారు.

తుల్కాపురం చెరువులో నీరుకూడా చాలపోతే ఆచెరువు నుంచి 10 మైళ్ళ ఆవలవున్న భూమిట్టవాగుసుంచి ఫిడర్ కాలవ తవ్వవలసివున్నది. ఆ విధంగా ఎంత నీరుమళ్ళించగలమో పరిశీలనలో వున్నదనీ, అది పూర్తి అయితే ఎట్టకానికి నీటి కొరత వుండదన్నారు.

ప్రస్తుతం చేలకు నీరు ఇవ్వకపోతే రెండు లక్షల రూపాయల పంట నష్టపోతుందనీ, ప్రస్తుతం చేలలోవున్న పంట చెడిపోకుండా నీరు వదలవలసిందనీ, మిగిలిన విషయాలు తరువాత మాసుకోవచ్చనీ, శ్రీ రాజారెడ్డి తమ మెమొరాండంలో తెలియజేశారు.

కమ్యూనిస్టుపార్టీని అణచేందుకు అభివృద్ధి నిరోధకులయత్నం

ప్రజలంతా ఐక్యంగా ఓడించాలని బొంబాయి సభలో శ్రీ డాంగే హెచ్చరిక

బొంబాయి, ఫిబ్రవరి 20

కమ్యూనిస్టు వ్యతిరేక పెనుభూతాన్ని చూపి కమ్యూనిస్టు పార్టీని అణగ దొక్కాలని దేశంలో ప్రయత్నిస్తున్న అభివృద్ధి నిరోధక శక్తుల ప్రమాదాన్నిగుర్తి కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే ఈమధ్య బొంబాయిలో జరిగిన బహిరంగ సభలో హెచ్చరించారు. 25 వేల మంది హాజరయిన ఈ బహిరంగ సభ ఫిబ్రవరి 17 - న బొంబాయిలో జరిగింది.

"కమ్యూనిస్టుపార్టీని అణచేందుకు జాతీయ అత్యవసర పరిస్థితిని, చైనా దురాక్రమణను ఉపయోగించి కోవాలనేవాళ్ళు ఒక విషయం తెలుసుకోవాలి. ప్రజలిచ్చే సంపూర్ణమైన తోడ్పాటే కమ్యూనిస్టు పార్టీకి శ్రీరామరక్ష. కమ్యూనిస్టులకు పరిస్థితి ఎంత అనుకూలంగా ఉన్నపటికీ వారిని అణచేందుకు రిక్తే ప్రయత్నాలు పూర్తిగా నిష్ప్రయోజనమైనవే" అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

"మా ఆయుధాలను తీసుకోండి, డబ్బు చెల్లించండి" అని వారంటూ ఉన్నాము.

ఏదేమైనప్పటికీ ఎంతకీ పాకిస్తాన్‌కు కాశ్మీరును దారాదత్తం చేసేయాలి. ఇది వారి తాత్పర్యం. నిస్సందేహంగా ఇది అమృతమైన జీ!"

సహాయంలో తేడా

"సోవియట్ దేశ సహాయానికి, సామ్రాజ్యవాద దేశ సహాయానికి చాల తేడా వుంది. అందుదేశ ఆకాశనౌకలు మనుషులతో మాపార్టీ జాతీయ సమితి ఆధ్వర్యంత తీవ్రంగా ఖండించింది. అటువంటి పథకాన్ని కృతనిశ్చయంతో గట్టిగా వ్యతిరేకించాలని జాతీయసమితి నిర్ణయించింది. ఈ పరిస్థితిని వివరణలను తెలుసుకోవడానికి ప్రధానమంత్రి పద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని జాతీయసమితి నిర్ణయించింది. ఏ దేశానికి స్థిరాలాలు యిచ్చేదిలేదని, ఎటువంటి మరణులు ఇర్వలలో లేవని ప్రధాన మంత్రి మాకు గట్టిగా హామీ ఇచ్చాయి"

"ప్రధానమంత్రి తటస్థ విధానాన్ని మేము బలపరచటానికి భిన్నంగా కారణంఇది. అనకాశవాదానికిలోబడిగాని లేక పైపైనాని మేము బలపరచలేదు. దీనికి బదులు మేము వ్యతిరేకించి వలసిన పూర్తి విశ్వాసంతో మేము ఆ పని చేస్తాం. అకస్మాత్తుగా ఏ విధానాన్నైనా బలపరచవలసివస్తే దృఢచిత్తంతో చిత్తశుద్ధిగా ఆ విధానాన్ని పూర్తిగా బలపరుస్తాం." అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

గత ఎన్నికలలో శ్రీ నెహ్రూను బలపరచింది, అత్యవసర పరిస్థితి ఏర్పడ్డానికి ఎన్నికై దేశాల సైనికకూటమిలో భారత దేశాన్ని చేర్చాలని ప్రతిపాదించిన వారిని శ్రీ డాంగే నిశితంగా విమర్శించారు "ఇది శ్రీ నెహ్రూకాని, కేంద్రకాంగ్రెసు కాని విధి నిర్వహణకాదు. విచారించవలసిన విషయమేమంటే చాలమంది కాంగ్రెసు వారు, జనసంఘ్, స్వతంత్రపార్టీ శక్తులతో కలసి ఈవిధంగా కుట్రపన్నుతున్నారు." అని శ్రీ డాంగే అన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తుల ప్రయత్నాలు

"కమ్యూనిస్టులను కాలగాయాలని, కుటకూటాలతో నిర్మూలించాలని, శ్రీ నెహ్రూ ప్రభుత్వాన్ని కూలద్రోయటం ద్వారా మరపటికి భూమిమీద డాలర్ అధికారాన్ని ప్రతిష్ఠ పెట్టాలని అభివృద్ధి నిరోధకశక్తులు మన దేశంలో ప్రయత్నిస్తున్నాయి అదృష్ట వశాత్తు, మన ప్రజల దృఢ నిశ్చయతో ఈ పన్నాగాలను భగ్నం చేయడం జరిగింది." అని శ్రీ డాంగే వివరించారు.

కొలంబో ప్రతిపాదనలను శ్రీ డాంగే వ్యాఖ్యానిస్తూ కమ్యూనిస్టుపార్టీ వైఖరిని ఇలా వివరించారు. "ఈ ప్రతిపాదనలు శాంతియుత సంప్రదింపులకు ప్రాతిపదికగా ఉండగలవని కొలంబో ప్రతిపాదనలను అంగీకరించి పరిష్కారం సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవలసిన ఆవశ్యకతను నైజా గుర్తించగలదనే మేము ఆశిస్తున్నాం."

"ఏ వ్యక్తితోను, ఏ పంస్థతోను వేయి పొంటం సలపటంలేదు. నైజా ప్రజల శ్రేయత్వాన్ని మనం కోరటంలేదు అంటుచేత, పరస్పర సంప్రతింపులు జరగాలని, శాంతియుతంగా సమస్యలు పరిష్కరించాలని మేము విజ్ఞప్తిచేశాము" అని శ్రీ డాంగే నొక్కివక్కాణించారు.

జనపథ్, స్వతంత్రపార్టీ కార్యకలాపాలను శ్రీ డాంగే తీవ్రంగా విమర్శిస్తూ వారిని "జాతి వ్యతిరేకులు"గా వ్యాఖ్యానించారు.

"ప్రజలకర్తవ్యాన్ని విజ్ఞప్తిస్తూ జాతీయ సమితి అత్యంత తీవ్రంగా ఖండించింది. అటువంటి పథకాన్ని కృతనిశ్చయంతో గట్టిగా వ్యతిరేకించాలని జాతీయసమితి నిర్ణయించింది. ఈ పరిస్థితిని వివరణలను తెలుసుకోవడానికి ప్రధానమంత్రి వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని జాతీయసమితి నిర్ణయించింది. ఏ దేశానికి స్థిరాలాలు యిచ్చేదిలేదని, ఎటువంటి మరణులు ఇర్వలలో లేవని ప్రధాన మంత్రి మాకు గట్టిగా హామీ ఇచ్చాయి"

"ప్రధానమంత్రి తటస్థ విధానాన్ని మేము బలపరచటానికి భిన్నంగా కారణంఇది. అనకాశవాదానికిలోబడిగాని లేక పైపైనాని మేము బలపరచలేదు. దీనికి బదులు మేము వ్యతిరేకించి వలసిన పూర్తి విశ్వాసంతో మేము ఆ పని చేస్తాం. అకస్మాత్తుగా ఏ విధానాన్నైనా బలపరచవలసివస్తే దృఢచిత్తంతో చిత్తశుద్ధిగా ఆ విధానాన్ని పూర్తిగా బలపరుస్తాం." అని శ్రీ డాంగే ఉద్ఘాటించారు.

గత ఎన్నికలలో శ్రీ నెహ్రూను బలపరచింది, అత్యవసర పరిస్థితి ఏర్పడ్డానికి ఎన్నికై దేశాల సైనికకూటమిలో భారత దేశాన్ని చేర్చాలని ప్రతిపాదించిన వారిని శ్రీ డాంగే నిశితంగా విమర్శించారు "ఇది శ్రీ నెహ్రూకాని, కేంద్రకాంగ్రెసు కాని విధి నిర్వహణకాదు. విచారించవలసిన విషయమేమంటే చాలమంది కాంగ్రెసు వారు, జనసంఘ్, స్వతంత్రపార్టీ శక్తులతో కలసి ఈవిధంగా కుట్రపన్నుతున్నారు." అని శ్రీ డాంగే అన్నారు.

కేంద్రమంత్రుల గృహాలలో విద్యుచ్ఛక్తి, నీటి పద్దుల ఖర్చు

రు 162 వేలు అయినట్లు కేంద్రమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 7

కేంద్ర ప్రభుత్వ మంత్రుల నివాస భవనాలలో ఈ ఏడు విద్యుచ్ఛక్తి నీటి వినియోగంకింద మొత్తం రు.1,83,000 ఖర్చు అయింది.

కేంద్ర ప్రభుత్వ గృహ నిర్మాణం, పునరావాస శాఖమంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా వేడుక్కడ తన శాఖకు చెందిన పార్లమెంటు సలహా సంప్రతింపుల కమిటీలో ఈ విషయం వెల్లడించినట్లు తెలుస్తోంది

మంత్రుల భవనాలకు రు13,01,712ల విలువగల ఫ్యూర్, ఫర్నిచరు విద్యుత్ పరికరాలు మొదలైనవి సరఫరా చేయబడినట్లు ఆయన వెల్లడించారు.

శ్రీ ఎ యం. తరీఖ్ ప్రశ్నకు శ్రీ ఖన్నా జవాబు చెబుతూ ఈ విషయం వెల్లడించారు.

మంత్రుల నివాసం, విద్యుచ్ఛక్తి, నీటిసరఫరాలకు ఉచితరకాలు కల్పిస్తూ, పార్లమెంటు చేసిన చట్టం మూలాన మంత్రుల నివాసగృహాలలోనీరు, విద్యుచ్ఛక్తి వాడకంపరిమితి విధించాలని తానుసేసినసూచనను అమలు జరపడానికి విజ్ఞప్తిపోయిందని ఆయన చెప్పారు.

కిక్కిరంతులయిన కాలేజీ విద్యార్థి లందరికీ సైనిక శిక్షణ పథకం, జేకే యంతటా ఇంకా లేనందుకు పంట చెడిపోకుండా నీరు వదలవలసిందనీ, మిగిలిన విషయాలు తరువాత మాసుకోవచ్చనీ, శ్రీ రాజారెడ్డి తమ మెమొరాండంలో తెలియజేశారు.

యాత్రల అభివృద్ధికై అడ్ హాక్ కమిటీ

ఏర్పాటు చేయబడినట్లు కేంద్ర శ్రీ జగజీవన్‌రామ్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 7

దేశంలో యాత్రలు పెంపొందించడానికి అనువైన మార్గాలు, పద్ధతులు సూచించేందుకు అడ్ హాక్ కమిటీ ఏర్పాటుచేయబడినట్లు కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ వేడుక్కడ వెల్లడించారు.

వేడుక్కడ జరిగిన అఖిల భారత యాత్రా ఏజెన్సీల సంఘం 12 వ వార్షిక కోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం వెల్లడించారు

యాత్రికుల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ప్రజలకు ఉత్తమ వసతి సౌకర్యాలు కల్పించడం, ప్రయాణ సౌకర్యాలు మెరుగుపరచడం, యాత్రికులకు అవసరమైన సమాచారాన్ని అందించడం, యాత్రికులు ఎదుర్కొనే ఇబ్బందులను తొలగించడం ఈ కమిటీ ముఖ్య కర్తవ్యాలని శ్రీ జగజీవన్‌రామ్ తెలియజేశారు.

అత్యవసర స్థితివల్ల తిరుపతి ఘాట్‌రోడ్ పని నిలుపుదల

శాసన సభలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 7

తిరుపతి నుండైకి రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం అత్యవసర పరిస్థితి కారణంగా నిల్చిపుంచినట్లు దేవాదాయ శాఖమంత్రి శ్రీమతి సదాలక్ష్మి శాసనసభలో శ్రీ తెన్నేటి విశ్వనాథం గారికి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

గత సంవత్సరం ఘాట్ రోడ్డుపై సుంకం రూపంలో రు. 26. 36 లక్షల రూపాయలు వసూలయినట్లుకూడా మంత్రి చెప్పారు.

"ఇప్పటికి మూడవ్రద పెండింగులోవున్న రివిన్యూ విచారణలో పాధ్యమిమిటకున్నూ, ఈ దిగువ సమాయపరిచిన దస్తావేజుల సహాయపరిచిన మేరకున 6-3-63 తేదీ పగలు 11 గంటలకు దరిలో మా వద్ద హాజరుపడున్నూ, మా వల్ల పుత్తడుపు పొందడుండా అచ్చటనుండి వదలి వెళ్ళకుండా పుండుటకున్నూ యిందు మూలకముగా మీకు సమను చేయబడుచున్నాము" "మీ అదుమానం, వడ్డీ వ్యాపారపత్రెక్కలు దాఖలు పరచేది"

నిర్బంధంగా రక్షణనిధి వసూలు కూడదన్న ప్రధాని ప్రకటనను కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ వై. కోటేశ్వరరావు, శ్రీ జరంగుల రంగనాయకులుగార్లు సూచించారు.

అయినా తహశీల్దారు తన నిర్బంధ పద్ధతిని విడవాడలేదు. తనకు నచ్చినంత మొత్తం ఇచ్చిన తర్వాతనే సమన్లను తహశీల్దారు ఉపసంహరించుకున్నారు.

వైగా అడిగినంత ఇవ్వలేదన్న కారణముతో తహశీల్దారు ఒక కొట్లోకి దొరబడి తూపు రాళ్ళను కొన్నింటిని స్వాధీనపరచుకొని డబ్బు చెల్లించిన తర్వాత తర్వాత తిరిగి ఇచ్చి వేశారు. ఇలాంటి పద్ధతులు ఎన్నో ప్రయోగిస్తూనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు

సమన్లు జారీ

(1 వ పేజీ తరువాయి)

నిధి కమిటీలకు ఎలాంటి వెదిరింపు పద్ధతులు తహశీల్దారు అనుసరిందుతున్నదీ ఈ కింది రెవిన్యూ లేఖనం చందలూరి గ్రామంలో ఆయన అవలంబించిన వైఖరినిబట్టి తెలుస్తున్నది తనకు నచ్చినంత డబ్బు యివ్వడానికి శక్తిలేదని చెప్పిన వర్షకులను దబ్బికి రమ్మంటూ సమన్లు జారీచేశారు. అపలు ఎవరు ఈ వ్యాపారాలు చేస్తున్నదీ, ఎటు వేయి విడితే ఎంతగుంటుందనే అనుమానం, వడ్డీ వ్యాపారం లెక్కలు దాఖలు చేయవలసిందంటూ దిగువ విధంగా సమన్లు జారీచేశారు.

"ఇప్పటికి మూడవద్ద పెండింగులోవున్న రివిన్యూ విచారణలో పాధ్యమిమిటకున్నూ, ఈ దిగువ సమాయపరిచిన దస్తావేజుల సహాయపరిచిన మేరకున 6-3-63 తేదీ పగలు 11 గంటలకు దరిలో మా వద్ద హాజరుపడున్నూ, మా వల్ల పుత్తడుపు పొందడుండా అచ్చటనుండి వదలి వెళ్ళకుండా పుండుటకున్నూ యిందు మూలకముగా మీకు సమను చేయబడుచున్నాము" "మీ అదుమానం, వడ్డీ వ్యాపారపత్రెక్కలు దాఖలు పరచేది"

నిర్బంధంగా రక్షణనిధి వసూలు కూడదన్న ప్రధాని ప్రకటనను కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీ వై. కోటేశ్వరరావు, శ్రీ జరంగుల రంగనాయకులుగార్లు సూచించారు.

అయినా తహశీల్దారు తన నిర్బంధ పద్ధతిని విడవాడలేదు. తనకు నచ్చినంత మొత్తం ఇచ్చిన తర్వాతనే సమన్లను తహశీల్దారు ఉపసంహరించుకున్నారు.

వైగా అడిగినంత ఇవ్వలేదన్న కారణముతో తహశీల్దారు ఒక కొట్లోకి దొరబడి తూపు రాళ్ళను కొన్నింటిని స్వాధీనపరచుకొని డబ్బు చెల్లించిన తర్వాత తర్వాత తిరిగి ఇచ్చి వేశారు. ఇలాంటి పద్ధతులు ఎన్నో ప్రయోగిస్తూనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు

ఉపాధ్యాయులకు ఉచిత వైద్యం

ప్రభుత్వ పాఠశాలలోనూ, స్థానిక సంస్థల నిర్వహణలోవున్న పాఠశాలలోనూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం వుచిత వైద్యసౌకర్యం అందజేస్తున్నదని, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ మండలి వేంకట్యు ప్రశ్నకు ఆరోగ్యశాఖ మంత్రి సమాధానమిచ్చారు.

రవీంద్ర భారతి

18 లక్షల రూపాయల వ్యయంతో హైదరాబాద్‌లోనిర్మించనున్న రవీంద్రభారతి భవనం నమూనా ఖరారు చేయబడిందనీ, ఆ భవనం కోసం అశ్వక్షుడక్కడ పగుళ్లు యేర్పడినట్లు చెప్పడం పరికాదనీ, విద్యాశాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ పర్వతనేని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సభ్యులు పదే పదే ఆపాదించే ప్రశ్నలు వేయవద్దని విజ్ఞప్తి చేశారు.

ఇండిపెండెంటు సభ్యులు అందుపైన తీర్మానం ప్రవేశపెట్టడానికి సభ్యులకు అనుమతి లభించి, ఒక ప్రశ్న అడిగిన తర్వాత సంక్షిప్తంగా సమాధానమివ్వడం మంత్రుల కౌన్యత అన్నారు.

విద్యామంత్రి రవీంద్ర భారతి భవనం నమూనా "అత్యద్భుతమైందనీ, దానికోసం తయారుచేసిన అనేక నమూనాలను పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం, ప్రస్తుత భవనం నమూనాను చేపట్టిందనీ అన్నారు.

మరో 3 అఖిలభారత సర్వీసుల ఏర్పాటు

వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 7

ఇంజనీరింగ్, ఆటమ్, వైద్య, ఆరోగ్య శాఖలను కూడా అఖిలభారత సర్వీసులుగా చేయడానికి కేంద్రప్రభుత్వం బిల్లు తయారు చేస్తున్నది ఈ మూడు సర్వీసుల ఏర్పాటులో మొత్తం అఖిల భారత సర్వీసుసంఖ్య ఐదింటికి పెరుగుతుంది.

ఇంతవరకుమాత్రం పరిపాలన, పోలీసు శాఖలు అఖిలభారత సర్వీసులుగా ఉన్నాయి.

వేడుక్కడ జరుగుతున్న అఖిలభారత ప్రధాన కార్యదర్శుల సమావేశంలో ఈ విషయం వెల్లడయింది. ఈ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎ విశ్వనాథన్ అధ్యక్షత వహించారు ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

నూలు, రంగులపై సర్‌చార్జీ చేనేత పరిశ్రమకు చావుదెబ్బ

బడ్జెట్ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ తంతులు, మహజర్లు పంపాలని చేనేత సంఘ ప్రకటన

ఇంత విపత్తులోనైనా ఐక్యాందోళనలో కలిసి రమ్మని చేనేత కాంగ్రెస్‌కు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 7

నూలు, రంగుల ధరలు ఇప్పటికే తడిసి మోపై వుండగా 1963-64 బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం ముడిపత్తి దిగుమతి సైనా, దేశంలో తయారయ్యే రంగులు, రసాయనాలపైనా విధింపబడే దిగుమతి సుంకం, వర్ధార్టిలవల్ల నూలు, రంగుల ధరలు భ్రంచరానంతగా పెరిగిపోయి చేనేత పరిశ్రమపై చావు దెబ్బను తిస్సాయిగనుక ఈ ప్రతిపాదనలమ వ్యతిరేకిస్తూ చేనేత వారు ధ్రిల్లికి తంతులు, మహజర్లు పంపాలవి ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం ఒక ప్రకటన చేసింది.

ఆంధ్రప్రదేశ్ చేనేతసంఘ అధ్యక్షులు శ్రీ పెద్దిటి వీరయ్య, ఉపాధ్యక్షులు శ్రీ పుల్లల పత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ కడుపు శామలుగార్లు చేనేత సంఘం తరపున ఈ ప్రకటనను జారీ చేశారు.

బడ్జెట్ ప్రతిపాదనల వివరాలు పూర్తిగా ఇంకా తెలియకున్నా, మంత్రిగారాయం గా తెలిసినవానినిబట్టి చూచినాగానీ, ఈ నూతన ప్రతిపాదనలు చేనేత పరిశ్రమను సర్వనాశనం చేసే విధంగా వున్నాయనీ, ఈ పందెర్భంలో చేనేతరాచ విశ్వంగా ఆందోళన చేయక పోతే అనలు ఆ పరిశ్రమ ఈ దెబ్బతో పూర్తిగా చితికి పోగలదని వాపు హెచ్చరించాడు. ఇట్టి విపత్తుల్లోనైనా చేనేత కాంగ్రెసు తన మూర్ఖత్వాన్ని విడనాడి, ఈ అన్యాయ ప్రతిపాదనలను విరసించడంలో విశ్వకృషికి దోహదం చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశాయి.

ప్రకటనలో యిలా వుంది.

"1958 కన్నా పరిస్థితి మంత్రిధం జాటినుండి చేనేత పరిశ్రమ తీవ్రాతితీవ్ర మైన కష్టాలను, ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. అప్పుడప్పుడు ప్రభుత్వం బట్టల విదుదల కొరకు ప్రత్యేక రిబేటును మంజూరు చేయడమే ఇందుకు సాక్ష్యం.

సరిగ్గా అవాటినుండే నూలు ధరలు, రంగుల ధరలు విపరీతంగా పెరుగుతూ వస్తున్నాయి. ఇవన్నీ ఎప్పటికప్పుడు విపరించినవే కనుక తిరిగి చెప్పడం చర్వితచర్వణంగా వుంటుంది.

అసలు మూడు వారాల క్రితమే ఫిబ్రవరి మధ్యలో నూలుధరలను పెంచవలని మిల్లు యజమానుల సంఘం వారు ఒక ప్రకటన చేశాయి. ఆ ప్రకారం 30 కౌంటు నూలు (10 పౌన్లు) ధర టు 20-75 నుండి టు 23-75 అయింది. 40 కౌంటు నూలు ధర టు28-25 నుండి టు 33 లు అయింది

ఎంతకాలంగానో నూలు, రంగుల ధరలకు కళ్ళేలేకుండా ఆల్లాడిపోతున్న చేనేత పరిశ్రమపై"దెబ్బమీదదెబ్బ"వలె క్రొత్త బడ్జెట్ ప్రతిపాదనలు కర్చి పడ్డాయి. అవి మామూలుగానే చేనేతకారికి తీవ్రమైన ఆందోళన కల్గించాయి.

ఈ ప్రతిపాదనల ప్రకారం కిలో గ్రాం మండి ప్రస్తుతి 10 ప. సైపల దిగుమతి సుంకం విధించ బడుతుంది. చేనేతలలో తయారయ్యే రంగులు, రసాయనాల (ధరల) పై మాటికి 10 శాతం పర్ ఛార్జీ విధింపబోతాయి. అంటే వీటి ధరలు ఆకాశాన్నంటుతా యన్నమాట. ఇక 85 శ కౌంటుకు పైబడిన కౌంట్ల నూలుపై మాటికి 83½ శాతం పర్ ఛార్జీని, 83 శ కౌంటుకంటే తక్కువ కౌంట్ల నూలుపై మాటికి 20 శాతం పర్ ఛార్జీని విధిస్తారు.

ప్రస్తుతమున్న ధరలు ఈ మోతకు, విజయంలో ఇంతకంటే కాస్త ఎక్కువ గానీ పెరగుతాయనేది స్పష్టం.

గత సంవత్సరం ప్రతి నూలుపై ఉత్పత్తిసుంకాన్ని విధించరాదని చేనేత కాయ పెద్దగా ఆందోళన జరిపాము. ఫలితంగా 40 కౌంటు లోపుగల నూలుపై మాత్రం దీన్ని అప్పుడు తొలగించాయి.

ఇప్పుడు ఈ ప్రతిపాదన ప్రకారం "ఓక్కడెబ్బకు రెండుపిట్టలు" రాలాయి.

ఏదుంటే, 85 కౌంటు కుపైబడిన కౌంట్ల నూలుపై 20 శాతం పర్ ఛార్జీని వేశారు. ఇది ఈ ఏటికి సంబంధించినంతవరకు కొత్తది. పాత దోపం పూర్వంలానే అన్నట్లు 85 కౌంటుకు లోపుగల కౌంట్లపై 20 శాతం పర్ ఛార్జీని కూడా వేశారు.

బట్టల విదుదలకాక చేనేత పాపైటీ లేమి, మార్కెట్ సిబ్బందిలేమి తల్లకిందులై తుండగా ఈ విధంగా అటు నూలు ఇటు రంగుల ధరలూ పెరగడంలో మొత్తం చేనేత పరిశ్రమే చావుదెబ్బ తినక తప్పదు.

ఒక ఆంధ్రలోని పాపైటీలలో కే కోట్ల రూపాయలకు పైన పట్టుకు నిల్వ వున్నట్లు అంచనా. (పైత్రాబాద్ పాపైటీలది కాకుండా) మొత్తం వీరిపై కర్చిపడ్డ భుండే వడ్డీ లెక్క పరిగా తెలియదు, ఏమైనా పాపైటీ మెన్లాలంటే మూడింతలు పెట్టుబడి అనలవారిదగ్గర ఎంత నిల్వవుంటుందో కులభేగానే వూహించవచ్చు.

బట్టవిదుదల కాని స్థితి ఎంతకాలం కొనసాగుతుందో 1968 ఫిబ్రవరిలో 16-23 లేదీల మధ్య ఆంధ్ర చేనేత బహుకార సంఘం తానుగా "చేనేత వస్త్ర ప్రదర్శనం" అని జరిపి, తన వ్యంత ఖర్చుపై ½-00 కి 10 ప. సైలకితటువంటివస్త్రాలను కొన్నది. ఆరకాంత నిల్వల పరిస్థితి ప్రకాశించిన కేంద్రం ఈ మార్చి 1 నుండి 15 శ తేదీ వరకు సెన్సల్ రిబేటును యిచ్చింది. దీన్నిబట్టి ఈ రాష్ట్రానికి ఎంతో కొంత ప్రభుత్వ సాయమున్న సాపైటీకే ఎంతగా అల్లాడిపోతున్నాయో సుస్పష్టం.

ప్రజల జీవన వ్యయ ప్రమాణం రాను రాను చాలా హెచ్చుగా పెరుగుతున్నది. లోటు బడ్జెటు విధానంవల్ల ఇంకొక పైపున రూపాయి విలువ హీనంయిపోతున్నది. ఆరకాంత ధరలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితిలో చేనేత ప్రజలు చేసింది కూటికి చాలక చిరాకు పడుతున్నారు. గుడ్డ ఖర్చుకాక ఇంకొక పైపున వారికి చేతినిండా పని కరువవుతున్నది. ఎంత నరుకైనా వారిపట్ల కొన్ని మాస్టర్ వీవర్లు చేతినిండా పనివిచ్చలేని అవైర్యస్థితిలో పడ్డారు. ఏవిధంగా బ్రతుకుతెరువో తోచని దైన్యం పని వారిని క్రుంగదీస్తున్నది.

చేనేతదైనా, మిల్లుదైనా వీరకం గుడ్డను కొనేవారిపై నైనా కాపరీ తమ పన్నుల ప్రభారం పడుతున్నదనే వివరాన్ని క్షుణ్ణంగా చేస్తున్నాం.

ఇంత విపత్తు కాపుకొనిన స్థితిలో అందరుచేనేతాయ, మాస్టరువీవర్లుసైనా కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం."

సంఘ వ్యతిరేక శక్తులకు యువకుల ప్రతిఘటన

అవసరమని తూ॥ గో॥ జిల్లా యువజన నాయకుని ఉద్బోధ

రాజమండ్రిమార్చి 6

"దేశం ప్రగతి మార్గంలో నడుస్తున్నప్పటికీ, కొన్ని కులమతశక్తులు దానికి అడ్డుతగులుతున్నాయి. మిలిటరీ పరిపాలనను ప్రవేశపెట్టించాలని కొన్ని పార్టీలు తహతహలాడుతున్నాయి. అభివృద్ధి కోసం, శాంతి కోసం, తటస్థ విధానం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని కొందరు అడ్డుకుంటున్నారు. వాటినన్నింటిని ప్రతీవారు తెలుసుకోవాలి. యువకులు ముఖ్యంగా కులమత శక్తులకు వ్యతిరేకంగా పోరాడవలసి వుంటుంది."

అని రాజమండ్రి కొత్తపేట యువజన సంఘ ద్వితీయ వార్షిక మహాసభను ప్రారంభిస్తూ తూర్పుగోదావరిజిల్లా యువజన కాయకుడు శ్రీ పబ్బారపు చెల్లారావుగారు ఉద్బోధించారు.

"విశాలాంధ్ర" విశేష శ్రీ బరదా ప్రభోగానందం మాట్లాడుతూ, యువకులను పరైన మార్గంలో పెట్టడానికి యువకులే పూనుకోవాలని, త్రాగుడు, వ్యభిచారం పెంచలను, సంఘ వ్యతిరేక పైన పనులను యువకులు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

అనంతరం అల్పాహారవిందు జరిగింది. శ్రీ మిానాల లక్ష్మణస్వామి అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

(వి. వి.)

ఫిబ్రవరి నెలలో ఏడుకొండల వాని ఆదాయం

తిరుపతి, మార్చి 6

ఏడుకొండల వానికి 1968 ఫిబ్రవరి నెల ఆదాయం రు. 5,77,228-77 లు; 843 తులాల బంగారం; 10264 తులాల వెండి.

(వి. వి.)

తిరుపతిలో వర్షాకాలపు ప్రదర్శన దృశ్యం

కమ్యూనిస్టు నాయకుల నిర్బంధం అభివృద్ధి నిరోధకులకు ప్రోత్సాహకరం

వారిని తక్షణమే విడుదల చేయాలని

రామచంద్రపురంతాలూకా ప్రజానాయకుల విజ్ఞప్తి

రామచంద్రపురం, మార్చి 6

కమ్యూనిస్టు నాయకుల నిర్బంధం భారత దేశంలో కదుము గట్టిన అభివృద్ధి నిరోధకులకు మాత్రం ప్రోత్సాహకరం తప్ప మరెట్టి ప్రయోజనమూలేనిదనీ, వారిని తక్షణమే విడుదల చేయాలని ముఖ్యమంత్రిని కోరుతూ తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ప్రజానాయకులు ఆయనకొక ఆర్జీ పంపించారు.

ఆర్జీపై సంతకాలు చేసినవారు:

శ్రీయుతులు యిళ్ళ దండ్రన్న (తాలూకా కళ్యాణసాయిసంఘ కార్యదర్శి), పాపిరెడ్డి (రామచంద్ర క్తి (పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి), గండి పత్తిరాజు (పేపర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి), బండారు పత్తిరాజు (హోటల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి), నల్లా సత్యనారాయణ (పట్టణ కమ్యూనిస్టు సంఘ కన్వీనరు), లీలం సత్యనారాయణ (యువజన సంఘం కార్యదర్శి యస్. సారథం), అల్లక తాతాచార్యులు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి) ముసినిని వెంకట్రాయ (రిక్షాసంఘం కార్యదర్శి (వ్రాక్షారామ) చెలికాని వెంకటరామారావు (జిల్లా కమ్యూనిస్టునాయకులు), గండేటి పైడారావు (తాలూకా రిక్షావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు), జయంతి మూర్కొండేయులు (యునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు), పిచ్చిక సూర్యప్రకాశరావు (చిల్లర వర్తక సంఘం).

మానుకోట, సామర్లకోట కమిటీల తీర్మానం

కమ్యూనిస్టు నాయకులను తక్షణమే విడుదల చేయాలని, దేశంలో కార్మిక, కర్షక వర్గాలలో ఉత్సాహ వాతావరణం కలుగడానికి నాయకుల నిర్బంధం అవరోధంగానుక వెంటనే వారి నిర్బంధాన్ని రద్దుచేయాలని కోరుతూ వరంగల్ జిల్లా మానుకోట, తూర్పు గోదావరిజిల్లా పాదురక్కోట పట్టణ కమ్యూనిస్టు శాఖలు తీర్మానించాయి.

ఇసుకపాలెం వ్యవసాయ కార్మికసంఘ అభ్యర్థన

చెల్లూరు తాలూకా, ఓటపల్లి గూడూరు మజరా ఇసుకపాలెం వ్యవసాయ కార్మికుల సమావేశం 6 శ తేదీ రాత్రి జరిగింది. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ జి. ఎ. పద్మనాభయ్య, శ్రీ దూది బ్రహ్మయ్యగార్లు పాల్గొన్నారు.

ఆయుర్వేదతో గ్రామ వ్యవసాయ కార్మికసంఘ కమిటీని ఎన్నుకొన్నారు. దీనికి (శీ ఎంబేటి తుక్కాను అధ్యక్షులు, (శీ పుమ్మడి వెంకటయ్య కార్యదర్శి.

కమ్యూనిస్టు నాయకులను వెంటనే విడుదలచేసి, దేశరక్షణ కృషిలో పాల్గొనుటకు అవకాశము కల్పించవలసిందిగా శ్రీ కాలేపు అంకాల మురళీమోహన్ తమ గాఢ సంతాపాన్ని, తెలుపుమారుగా నిర్ణయం చేశారు.

రాజమండ్రి ఆల్యూమినియం వర్కర్పు యూనియన్ విజ్ఞప్తి

రాజమండ్రి ఆల్యూమినియంవర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం లో ఆపరేటివ్ ఫ్యాక్టరీ విద్దింగులో యూనియన్ అధ్యక్షులు శ్రీ అంపా ఐంద్రరావుగారి అధ్యక్షతను మూడు తన జరిగింది. కమ్యూనిస్టు నాయకులందరికీ విడుదలచేయాలని వారు తీర్మానించారు.

ఉత్పత్తి ప్రజా, కార్మిక నాయకుడు, పుస్తకాలక సంఘ ఉపాధ్యాయుల శ్రీ జి. యస్. బాలాజీదాను తిరుచుండి వేసుచేసి కైలు నిర్బంధంలో ఉంచినందుకు వారి తీవ్రనిరసన ప్రకటించారు.

హైదరాబాద్ నుండి ప్రారంభించిన ఫండం కమిమనయరథి అల్యూమిని యం కర్తక సంఘం కార్మికులు ప్రారంభించి పదును 1-1-63 నుండి తీయునని చెప్పినప్పటికీ స్థానిక కర్తకులు నిర్బ్రత్యంతో ప్రారంభించిన ఫండం ఈ రోజువరకు తీసుకపోవడాన్ని గర్హించారు. వై అధికారులు తగిన ధర్య తీసుకోగోరారు.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సుకల్పించిన కార్మికులు వెలక్తాలో వున్న ప్రభుత్వం నుండి వారికి ఆర్థిక సహాయం వర్చేంతవరకు ఆయా యజమానులు కార్మికులకు యింటి ఖర్చుల నిమిత్తం ఏమీ చేయకూలో కార్మిక సంఘ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి ఉత్తరాలు (వాసినా గుర్తించని కర్తకుల నిర్బ్రత్యంపట్లకూడా తమ ఆందోళనను ప్రకటించారు.

గూడవల్లి కమ్యూనిస్టుశాఖ, పంచాయతీల అభ్యర్థన

గుంటూరుజిల్లా గూడవల్లి గ్రామ కమ్యూనిస్టుశాఖ, గూడవల్లి పంచాయతీ బోర్డు సమావేశములలో నిర్బంధించిన కమ్యూనిస్టు నాయకులనువిడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని వీర్రగ్రహంగా తీర్మానాలు చేశాయి.

ముఖ్యమంత్రికి శ్రీమతి సూర్యాంబ వినతి

చెల్లూరు, మార్చి 6

చెల్లూరుజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పమిమాయ రావుగోటయ్యగారి పతి మణి శ్రీమతి సూర్యాంబగారు, సుభద్ర మంత్రి శ్రీ పంకిరెడ్డిగారికి ఒక ఆజ్ఞ ప్రాసు కొంటూ భర్తను నిర్బంధం నుండి తక్షణం విడుదల చేయాలని విన్న వించారు.

గత మూడు నెలలుగా కాను, రక్త అస్త్ర, మూత్ర సంబంధ వ్యాధులకు లోనైనామనీ, తమకు యిలాంటి స్వంత ఆస్తిపాస్తులేవనీ, తమ కుటుంబానికి ఈ లోపల ఆర్థిక సహాయం (అలవెన్సు) అందజేయాలని ఆమె అర్థించారు.

పత్తేపురంలో భూస్వామ్య దౌర్జన్యం

మూనుకోట, మార్చి 6

మూనుకోటతాలూకా పత్తేపురం గ్రామంలో సాంఘిక బహిష్కరణకు గురైన కొడుకు మోహన్ రెడ్డి ఫిబ్రవరి 22 వ తేదీన పంచాయతీబోర్డు సభ్యుడు శ్రీ నారాయణను ఇంటిలోనూ చాల దారుణంగా కొట్టగా, ఆయన తెలిసూచ పగిలింది. నారాయణ తండ్రిశీరందగట్ల గోప్యు(పంచాయితీ పభ్యుడు బాగా మునలివాడు)కు కూడ కొట్టడానికి ప్రయత్నించాడు. కాని ఆయన తప్పించుకొన్నాడు. నారాయణ తమ్ముణ్ణి కొట్టాడు.

ఈవిషయం పంచాయతీకి జరిగిన ఎన్నికలలో శ్రీ కందగట్ల నారాయణ పోటీలేకుండా ఎన్నుకోబడ్డాడు. ఆకసితో ఈ దౌర్జన్యం జరిపాడు.

వైరాసమితి ఉపాధ్యాయసంఘం

వైరా, మార్చి 6

ఖమ్మంజిల్లా వైరా పంచాయతీ సమితి ఉపాధ్యాయుల యూనిటీల సమావేశం నూతన సంవత్సరానికి క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: కె కేశవమిరి రావు, ఉపాధ్యక్షులు: వి. వెంకట్రామయ్య, కార్యదర్శి: పి హెచ్. సువర్ణకుమారి, పత్రికా కార్యదర్శి: జి భద్రాద్రిధారి, కోశాధికారి: కె. లక్ష్మారెడ్డి. (వి. వి.)

మూసీప్రాజెక్టు రిజర్వాయర్‌లో మునిగిపోయిన గ్రామాలు

ప్రభుత్వం తగు నష్టపరిహారం త్వరగా యివ్వాలని ప్రజల విజ్ఞప్తి

నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట తాలూకాలో యూనవదిసైన ఒక సువ్యవసరం ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్టు నిజర్వాయరులో కాలం గుగ్రామములు అనగా ఓగోడు, వల్లాపురం, సోలిపేట, రామచంద్రపురం గ్రామములు జలమయమైనవి. ఈ కాలములు గ్రామాల ప్రజలకు ప్రభుత్వమువారు దాదాపు రు. 12 లక్షల వరకు నష్టపరిహారం యిచ్చినారు. ప్రస్తుతం ఇటులపాడు గ్రామంనూడ కొంతవరకు జలమయమైనది ఆగ్రామ పునర్నిర్మాణమునకు ప్రయత్నములు జరుగుచున్నవి.

మూసీ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించినాటినుండి 1963 వరకు ఈ ప్రాజెక్టు రిజర్వాయరులో జలమయమైన భూములను, ఆయా భూములలోయున్న బావులను, కొట్టములు, పాఠశాలలుకూడిన నిర్మాణములను ప్రభుత్వంవారు మూడు తడవలు 'పర్వే' చేసారు. పర్వే చేయబడిన ప్రతి స్థిరాస్తులకు రెండు తడవలు నష్టపరిహారం యిచ్చారు. గ్రామములోని గృహములకు గృహములలోని బేదబావులకు మొలగు యితర కట్టడములకు ఒక తడవ నష్టపరిహారం యిచ్చారు. ఇక చివరిసారి పర్వే చేయబడిన భూములకు తదితర నిర్మాణములకు నష్టపరిహారం యివ్వనున్నారు.

ఇలా ప్రాజెక్టు రిజర్వాయరులో జలమయమైన గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వారి నష్టపరిహారము ఒకే తడవ యివ్వకుండా, అందులవారీగా అప్పుడప్పుడు యివ్వడంవలన ఆయా గ్రామాల పేద ప్రజలకు నష్టపరిహారం విస్మయోజనమైంది. కొందరు పేద ప్రజలు ప్రభుత్వంవారు యిచ్చిన ప్రథమ నష్టపరిహారము డబ్బును పాత అప్పులు బాండ్లకు చెల్లించి తర్వాత యిచ్చిన నష్టపరిహారమును తిండిగింపం ఉయోగించుకున్నారు. జీవనాధారమైన భూములమ్ముకొని తర్వాత యిచ్చిన నష్టపరిహారమును ఇప్పటికానీ తిరిగి భూములు కొనలేకుండా పోయింది. అందువలన ఆలాంటి పేద ప్రజలు భూమిలేకుండా పోయింది. ఈ ప్రాజెక్టు నిర్మించక ముందు చూసినది ఇప్పటికిని గ్రామాల ప్రజలు వదిదాటి వెళ్ళిపోవడం. కాని ఇప్పుడు మూసీ రిజర్వాయరులో నీరు నిలుపుదలవల్ల ప్రాజెక్టు ఇరుప్రక్కల గ్రామాల ప్రజలకు అటువంటిది తిరుగుటకు వీలులేకుండా పున్నది.

ఇక ప్రాజెక్టు రిజర్వాయరులో జలమయమైన గ్రామాల పేద భూములలోనుండి చాలావరకు ఈ రోజున్నిర్మించాయి. అందువలన రిజర్వాయరులో మునిగిపోగా మిగిలిన్నున్న వారి కొద్ది భూములలో నష్టపరిహారం విషయంలోనూడా కొందరు పేద ప్రజలకు చాలా అన్యాయం జరిగింది. కాస్త ధనికులైన వారి ఇండ్లు, బేదబావులు తదితర కట్టడములు అంత పెద్ద నిర్మాణములు కాకపోయినప్పటికీ పున్కలంగా నష్టపరిహారం ఇచ్చారు. కొందరు పేద ప్రజల గృహములు, బేదబావులు మొలవలసినవి మంచి నిర్మాణమైనప్పటికీ చాలా తక్కువ నష్టపరిహారం ఇచ్చారు. ఈ కుంభకోణం ధనికులు ఇచ్చిన దక్షిణల ప్రభావమే వంటున్నారు.

ప్రస్తుతం జలమయం కానున్న కొందరు రైతుల భూములను పర్వే చేశారు. ఈ పర్వే కొందరు రైతుల భూములు పూర్తిగా జలమయమైనవి. కొందరికి పడింగుటులు, ఇరవై గుంటల భూమి మిగిలింది. ఇలా మిగిలిన భూములలో కొందరికి బావులు, పసుల్లు కొట్టములు మొవలగు నిర్మాణములు గలవు. రిజర్వాయరులో జలమయమగా మిగిలినభూమిని వారు ఇతరరైతులకు అమ్ముకుంటారు. ప్రభుత్వంవారు మాటిమాటికి

శ్రీ మండల్ రెడ్డి కృష్ణారెడ్డి

పర్వే చేయబడ్డవారిలో మళ్ళీ ఎప్పుడైనా పర్వే చేయిస్తారేమో అని తాము భూములను రిజర్వాయరులో మునిగిపోతాయన్న భయంతో ఎవ్వరూ అలాంటి భూములను కొనుటలేదు.

జనగామ రోడ్డులో కుందూరి గ్రామమందర్లను, హైదరాబాదులోనున్న కొందరు నకిరెక్లు గ్రామము వద్దనూ కలుసుకొని మూసీప్రాజెక్టు మీదుగా ఒకటిన్న రోడ్డును నిర్మించమన్నారు. ఈ రోడ్డు నిర్మాణము ప్రారంభించి దాదాపు వాండ్లకు చెల్లించి తర్వాత యిచ్చిన నష్టపరిహారమును తిండిగింపం ఉయోగించుకొన్నారు. జీవనాధారమైన భూమిలేకుండా పోయిన తర్వాత యిచ్చిన నష్టపరిహారం డబ్బును ఏమి చేయలేదు. అందువలన ఆ రోడ్డు మీదనుండి బంధువులు పసుపులు పోవుటకు వీలులేకుండా పున్నది. ఈ ప్రాజెక్టు నిర్మించక ముందు మూసానది ఇరుప్రక్కల గ్రామాల ప్రజలు వదిదాటి వెళ్ళిపోవడం. కాని ఇప్పుడు మూసీ రిజర్వాయరులో నీరు నిలుపుదలవల్ల ప్రాజెక్టు ఇరుప్రక్కల గ్రామాల ప్రజలకు అటువంటిది తిరుగుటకు వీలులేకుండా పున్నది.

ఇది ప్రాజెక్టు నిర్మాణంలో ప్రధాన లోపమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయినట్లయితే ఈ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో సౌకర్యంగా వుంటుంది.

(వి. వి.)

రాజమండ్రి ఆల్యూమినియం వర్కర్పు యూనియన్ విజ్ఞప్తి

రాజమండ్రి ఆల్యూమినియంవర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం లో ఆపరేటివ్ ఫ్యాక్టరీ విద్దింగులో యూనియన్ అధ్యక్షులు శ్రీ అంపా ఐంద్రరావుగారి అధ్యక్షతను మూడు తన జరిగింది. కమ్యూనిస్టు నాయకులందరికీ విడుదలచేయాలని వారు తీర్మానించారు.

ఉత్పత్తి ప్రజా, కార్మిక నాయకుడు, పుస్తకాలక సంఘ ఉపాధ్యాయుల శ్రీ జి. యస్. బాలాజీదాను తిరుచుండి వేసుచేసి కైలు నిర్బంధంలో ఉంచినందుకు వారి తీవ్రనిరసన ప్రకటించారు.

హైదరాబాద్ నుండి ప్రారంభించిన ఫండం కమిమనయరథి అల్యూమిని యం కర్తక సంఘం కార్మికులతో ప్రారంభించి పదును 1-1-63 నుండి తీయునని చెప్పినప్పటికీ స్థానిక కర్తకులు నిర్బ్రత్యంతో ప్రారంభించిన ఫండం ఈ రోజువరకు తీసుకపోవడాన్ని గర్హించారు. వై అధికారులు తగిన ధర్య తీసుకోగోరారు.

ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్సుకల్పించిన కార్మికులు వెలక్తాలో వున్న ప్రభుత్వం నుండి వారికి ఆర్థిక సహాయం వర్చేంతవరకు ఆయా యజమానులు కార్మికులకు యింటి ఖర్చుల నిమిత్తం ఏమీ చేయకూలో కార్మిక సంఘ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపి ఉత్తరాలు (వాసినా గుర్తించని కర్తకుల నిర్బ్రత్యంపట్లకూడా తమ ఆందోళనను ప్రకటించారు.

మూసీప్రాజెక్టు రిజర్వాయర్‌లో మునిగిపోయిన గ్రామాలు

ప్రభుత్వం తగు నష్టపరిహారం త్వరగా యివ్వాలని ప్రజల విజ్ఞప్తి

